cell :9866334565 7
PLAN TODAY — BUILD TOMORROW
PMR BUILDING PLANNER
House Planning | Building Permission | HMDA & DTCP Layout Permission
Estimation | Home Loans | Valuations | Construction Drawings
HOUSE PLANNING · BUILDING PERMISSION · HMDA & DTCP LAYOUT PERMISSION · ESTIMATION · HOME LOANS · CONSTRUCTION DRAWINGS
Smart Plans... Stronger Structures... Better Tomorrow...

నేటి దిక్సూచి

www.netidiksuchi.com

తెలుగు దినపత్రిక

TGTEL/25/A3190

నేటి దిక్సూచి
తెలుగు దినపత్రిక
రిపోర్టర్స్ కావలెను
నూతనంగా వెలువడుతున్న నేటి దిక్సూచి తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలలో క్రింద తెలుపబడిన కాటగిరిలలో విలేకరులు కావలెను.
• జిల్లా బ్యూరో లు
• జిల్లా ఇంచార్జి లు
• నియోజకవర్గ రిపోర్టర్లు
• మండల రిపోర్టర్లు
ఆసక్తి గలవారు క్రింది నంబరను సంప్రదించండి
Call : 9100900931

ప్రచురణ. రంగారెడ్డి, సంపుటి:01 సంచిక :139 ఎడిటర్ పి. అలివేలు పేజిలు : 04, వెల. 2రూ/ సోమవారం- 14 - సెప్టెంబర్ - 2026

ఏపీకి 'అల్పపీడనం' ముప్పు - నేడు ఆ జిల్లాల్లో భారీ వర్షాలు! - అప్రమత్తమైన ప్రభుత్వం

అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి.

అత్యధికంగా 79.1, అత్యల్పంగా 32.5 మి.మీ వర్షపాతం నమోదవుతుంది.

ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.

అమరావతి : ఎల్‌నినో ప్రభావంతో ముఖం చాటేసిన వరుణుడు కరుణిస్తుండటంతో ప్రజలు, రైతుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. శనివారం సాయంత్రం రాష్ట్రంలో అనేత ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో రహదారులు జలమయమయ్యాయి. మరోవైపు అల్పపీడన ప్రభావంతో ఇవాళ ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దక్షిణ ఛత్తీస్‌గఢ్, దాని పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతోందని, 24 గంటల్లో ఇది విదర్భ మీదుగా పశ్చిమ వాయవ్య దిశగా కదిలే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

హైదరాబాద్‌లో డ్రంకెన్ డ్రైవ్.. 292 మందిపై కేసులు

వీకెండ్ వచ్చిందంటే చాలు.. పార్టీలు, పబ్బులతో ఎంజాయ్ చేసి రోడ్లపైకి వస్తున్న మందుబాబులకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు షాకిచ్చారు.

మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తున్న వారిని టార్గెట్ చేస్తూ స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ చేపట్టారు. ఈ తనిఖీల్లో ఏకంగా 292 మంది పోలీసులకు చిక్కారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 13: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన వీకెండ్ స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్‌లో ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 292 మందిపై కేసులు నమోదు చేశారు. వీరిలో 240 మంది బైకర్లు, 12 మంది ఆటో డ్రైవర్లు, 40 మంది కారు డ్రైవర్లు ఉన్నారు. అధిక మోతాదులో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోనున్నారు. 14 మంది వాహనదారులకు 301 నుంచి మిగతా..2లో

మట్టి వినాయకుడిని పూజించాలి

- మట్టి వినాయకుడిని పూజించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పిలుపునిచ్చారు.
- ఆనాడు పార్వతీదేవి నలుగు మట్టితోనే వినాయకుడిని తయారుచేసిందని వెల్లడించారు.
- ప్రతి ఊరికి మట్టి వినాయకుల విగ్రహాలను పెడతామని చెబితే పర్మినెంట్ ఏర్పాటు చేయిస్తానని

సిద్దిపేట జిల్లా, సెప్టెంబర్ 13 : మట్టి వినాయకుడిని పూజించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. సిద్దిపేట శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో (ఆదివారం) అమర్నాథ్ అన్నదాత సేవా సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు.

రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్ వచ్చింది

- హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.
- ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తామన్నారు.



హైదరాబాద్: ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారన్న సీఎం రేవంత్ రెడ్డి పేదరికం ఉన్నా ఆర్యవైశ్యులు కడుపులో దాచుకుంటారని స్పష్టం చేసారు. ఆయన ఇవాళ హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నముఖ్యమంత్రి ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తానని, వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్ ఉంటుందని రోశయ్య ఆనాడే సలహా ఇచ్చారు : ఆర్యవైశ్యులు ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రశంసించారు. ఆర్యవైశ్య సోదరులు పేదలకు ఉదారంగా అప్పు ఇస్తారని, తాను సుదీర్ఘ కాలం రాజకీయాల్లో రాణిస్తానని మాజీ సీఎం రోశయ్య గుర్తించారని పేర్కొన్నారు. అసెంబ్లీలో దూకుడుగా మాట్లాడుతుంటే ఆవేశం తగ్గించుకోవాలని చెప్పారని, ఆవేశానికి ఆలోచన తోడయితే భవిష్యత్ ఉంటుందని రోశయ్య సలహా ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. రోశయ్య ఎవరినైనా విమర్శిస్తారు కానీ దూషించరని కొనియాడారు. మిగతా..2లో

స్థానిక నేతలపై పరోక్షంగా విమర్శలు
గుప్పించిన మాజీ మంత్రి



- తాను కాంగ్రెస్ పార్టీని వీడుతున్నానన్న ప్రచారాన్ని కొట్టిపారేసిన కొండా సురేఖ
- మంత్రి పదవి పోయినందుకు బాధ లేదు, కానీ కారణం చెప్పకపోవడమే ఆవేదన కలిగించింది
- భవిష్యత్తులోనూ కాంగ్రెస్ టికెట్‌పైనే పోటీ చేస్తామని స్పష్టం చేసిన కొండా దంపతులు
- త్వరలో తన భర్త కొండా మురళికి పదవి వస్తుందన్న సంకేతాలు ఉన్నాయని వెల్లడి

హైదరాబాద్: తాను కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్టుగా కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారానికి మాజీ మంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే కొండా సురేఖ ఫుల్ స్టాప్ పెట్టారు. ఆ వార్తలన్నీ నిరాధారమైనవని, కేవలం కల్పిత కథనాలని ఆమె కొట్టిపారేశారు. తన భర్త కొండా మురళితో కలిసి ఆదివారం వరంగల్‌లో పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులతో

బ్రిక్స్ పగ్గాలు చైనాకు- ఇకపై ఫలితాలు
చూపించాల్సిందే'

బ్రిక్స్ ముగింపు సమావేశంలో ప్రధాని మోదీ

- ఢిల్లీ డిక్లరేషన్‌ను కాలపరిమితితో అమలు చేయాలని బ్రిక్స్ దేశాలకు మోదీ సూచన
- బ్రిక్స్ ఇక కేవలం దేశాల కూటమి కాదని, పరిష్కారాల వ్యవస్థ అన్న ప్రధాని

ఢిల్లి: బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు రెండో రోజు ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ దేశాలు తీసుకున్న నిర్ణయాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో కనిపించే ఫలితాలుగా మారాలని స్పష్టం చేశారు. దిల్లీలో ఆమోదించిన డిక్లరేషన్, బ్రిక్స్ దేశాల ఉమ్మడి లక్ష్యాలకు స్పష్టమైన దిశ చూపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు ముగింపు సమావేశంలో ఆదివారం మధ్యాహ్నం మోదీ మరోసారి మాట్లాడారు. రెండు రోజుల పాటు జరిగిన చర్చలు బ్రిక్స్‌పై తమ నమ్మకాన్ని మరింత పెంచాయని అన్నారు. మిగతా..2లో

బ్రిక్స్‌లో కొత్త బీమా వ్యవస్థ
పుతిన్ కీలక ప్రతిపాదన

- ధాన్యం మార్కెట్ కోసం సంయుక్త వ్యవస్థ పైనా రష్యా ప్రతిపాదన
- పాశ్చాత్య దేశాల ఆంక్షలతో రష్యా చమురు ఎగుమతులపై బీమా సమస్యలు
- మోదీపుతిన్ భేటీలో వాణిజ్యం, ఇంధనం, రక్షణ, సాంకేతికతపై చర్చ

భారత్ పై దాడి చేయాలనే ఆలోచన వస్తే
శత్రువుల వెన్నులో వణుకు పుట్టేలా ప్రధాని మోదీ చేశారు

- 2047 నాటికి దేశం అన్ని రంగాల్లో ముందుంటుందనే విశ్వాసాన్ని మోదీ ప్రజలకు కలిగించారన్న షా
- మోదీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చారని స్పష్టం
- డీకాలనైజేషన్ అంటే సత్యాన్ని ప్రామాణికంగా చూపడమేనని వ్యాఖ్య

ఢిల్లి : గతంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు పాకిస్థాన్ భూభాగంలోకి చొరబడి మరీ సమాధానం చెప్పే ప్రధాని భారత్‌కు ఉంటారని ఎవరూ ఊహించలేదని అమిత్ షా అన్నారు. సర్జికల్ స్ట్రైక్, ఎయిర్ స్ట్రైక్ లేదా 'ఆపరేషన్ సిందూర్', ఇలా ఏది తీసుకున్నా, భారత్‌పై దాడి చేయాలనే ఆలోచన చేయడానికి కూడా శత్రువులు వెన్నులో భయం పుట్టేలా చేసే రక్షణ విధానాన్ని నరేంద్ర మోదీ రూపొందించారని అన్నారు. రామ జన్మభూమి ఆలయ నిర్మాణం, కాశీ విశ్వనాథ్ కారిడార్, కేదార్‌నాథ్ పునరుద్ధరణ లేదా 'మహాకాల్ లోక్' నిర్మాణం వంటివి, ఏళ్ల తరబడి ఎవరూ మాట్లాడటానికి కూడా సాహసించని ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేశారని చెప్పారు. మోదీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చారని, 2047 నాటికి దేశం అన్ని రంగాల్లో అన్ని దేశాల కంటే ముందుంటుందనే బలమైన విశ్వాసాన్ని ప్రజలకు కలిగించారని కేంద్ర హోంమంత్రి స్పష్టం చేశారు.

ఎర్రచందనం స్మగ్లర్లను పట్టుకున్న సిబ్బందికి డిప్యూటీ సీఎం పవన్ అభినందనలు

- ఆపరేషన్ అరణ్యలో ప్రాణాలకు తెగించి ఎర్రచందనం స్మగ్లర్లను పట్టుకున్న అటవీ శాఖ సిబ్బందిని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందించారు.
- ఈ ఘటనలో స్మగ్లర్ల దాడిలో గాయపడిన సిబ్బందికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.

అమరావతి, సెప్టెంబర్13: ఆపరేషన్ అరణ్యలో ప్రాణాలకు తెగించి ఎర్రచందనం స్మగ్లర్లను పట్టుకున్న అటవీ శాఖ సిబ్బందిని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందించారు. ఈ ఘటనలో స్మగ్లర్ల దాడిలో గాయపడిన సిబ్బందికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. వారి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. అటవీ సిబ్బందిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

దేశంలోనే తొలిసారిగా అమరావతిలో
'క్వాంటమ్ బయో వ్యాలీ'

ప్రకటించిన సీఎం చంద్రబాబు

- ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్రమంత్రి జేపీ నడ్డా మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.
- శనివారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నడ్డాను సీఎం సాదరంగా ఆహ్వానించారు. శాలువాతో సత్కరించి శ్రీవారి ప్రసాదం అందజేశారు.

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. శనివారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నడ్డాకు సీఎం చంద్రబాబు సాదర స్వాగతం పలికి, శాలువాతో సత్కరించి, మిగతా..2లో

కూటమి ప్రభుత్వంపై
జగన్ మరోసారి ఫైర్

- డీఎస్సీ పోస్టింగ్‌లో అక్రమాలు జరిగాయంటూ వైసీపీ అధినేత జగన్ ఆరోపణలు
- 65 మార్కుల నుంచి 77 మార్కులకు మారిన వైనంపై సందేహాలు
- అర్హత లేని టెట్ పేపర్‌తో ఉద్యోగం ఇచ్చారని విమర్శ
- ఈ స్కాంపై చంద్రబాబు నైతిక బాధ్యత వహించాలని డిమాండ్

అమరావతి : టీడీపీ ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో భారీ స్కాం జరిగిందంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆరోపిస్తుండడం తెలిసిందే. దీనిపై ఆయన సోషల్ మీడియా వేదికగా మరోసారి ధ్వజమెత్తారు.

మొదటి పేజి తరువాయి

కూటమి ప్రభుత్వంపై జగన్ మరోసారి ఫైర్

ఓ అభ్యర్థి విషయంలో జరిగింది సరైన, పారదర్శక విధానమేనా? అని ముఖ్యమంత్రి చంద్రబాబును నిలదీశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. జగన్ తన పోస్టులో పేర్కొన్న వివరాల ప్రకారం, ఒక అభ్యర్థికి 65 టెట్ మార్కులతో, ఏడు దశల వెరిఫికేషన్ తర్వాత ఉద్యోగం కేటాయించారు. అయితే, ఆ తర్వాత అదే అభ్యర్థి అనర్హుడని డీఈవో నిర్ధారించారని తెలిపారు. అలాంటప్పుడు ఆ ఏడు దశల వెరిఫికేషన్‌లో ఏం జరిగిందని ప్రశ్నించారు. తనకు ఉద్యోగం ఎలా వచ్చిందో తెలియదని అభ్యర్థే చెప్పిన విషయాన్ని కూడా జగన్ ప్రస్తావించారు. విమర్శలు వెల్లువెత్తిన తర్వాత, ఆ అభ్యర్థికి 2018 టెట్‌లో 77 మార్కులు వచ్చాయని అధికారులు చెప్పడంపై జగన్ సందేహాలు లేవనెత్తారు. ఆ మార్కులు ముందే ఉంటే, డీఈవో ఎందుకు అనర్హుడని ప్రకటించారని ప్రశ్నించారు. అంతేకాకుండా, ఆ 77 మార్కులు ఎస్‌జీటీ పోస్టుకు అవసరమైన పేపర్‌కు బదులుగా, స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన పేపర్--దీలో వచ్చాయని, అయినా ఎలా అర్హత కల్పించారని నిలదీశారు. 2018 టెట్ స్కోర్‌తోనే ఉద్యోగానికి అర్హత ఉంటే, ఆ అభ్యర్థి 2025లో మళ్లీ టెట్ ఎందుకు రాశారని జగన్ ప్రశ్నించారు. ఇన్ని మలుపుల తర్వాత ఈ నియామక ప్రక్రియను పారదర్శకంగా జరిగిందని చెప్పగలరా? అని అన్నారు. ఇది డీఎస్సీ స్కామ్‌ను ప్రోత్సహించడం కాదా? అని ప్రశ్నిస్తూ, దీనికి చంద్రబాబు నైతిక బాధ్యత వహించాలని జగన్ డిమాండ్ చేశారు.

ధాన్యం మార్కెట్‌పైనా ప్రతిపాదన

బీమా వ్యవస్థతో పాటు బ్రిక్స్ దేశాల కోసం ప్రత్యేకంగా ధాన్యం మార్కెట్ ఏర్పాటు చేయాలని కూడా రష్యా ప్రతిపాదించింది. ఆహార భద్రత విషయంలో బ్రిక్స్ దేశాల మధ్య సహకారాన్ని పెంచే అవకాశం దీనివల్ల ఉంటుంది. ప్రపంచ ఆహార సరఫరా వ్యవస్థలో మార్పులు వస్తున్న సమయంలో ఈ ప్రతిపాదన కూడా ప్రాధాన్యం పొందింది. ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న సమస్యలను కేవలం వాటి లక్షణాలను పరిష్కరించడం ద్వారా కాకుండా, అసలు కారణాలను గుర్తించి సమగ్రంగా ఎదుర్కోవాలని పుతిన్ అన్నారు. సంప్రదాయ, కొత్త తరహా భద్రతా సవాళ్లను కూడా కలిసి ఎదుర్కోవాలని గ్లోబల్ సౌత్ దేశాలకు పిలుపునిచ్చారు.

బ్రిక్స్‌పై పెరుగుతున్న ఆసక్తి

బ్రిక్స్‌పై ప్రపంచ దేశాల ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోందని పుతిన్ చెప్పారు. స్వతంత్రంగా ముందుకు సాగడం, సమస్యలను కలిసి పరిష్కరించుకోవడం, అంతర్జాతీయ చట్టాలు, ఐక్యరాజ్యసమితి చార్టర్ సూత్రాలకు కట్టుబడి ఉండటం వంటి అంశాలు అనేక దేశాలకు ఆకర్షణీయంగా మారుతున్నాయని అన్నారు. బ్రిక్స్‌లో పూర్తి సభ్య దేశాలతో పాటు భాగస్వామ్య దేశాలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నాయి. ఈ విధానం ద్వారా సభ్య దేశాలు, భాగస్వామ్య దేశాలు, ఇతర దేశాలు, అంతర్జాతీయ సంస్థల మధ్య నేరుగా చర్చలకు అవకాశం ఏర్పడుతుందని పుతిన్ పేర్కొన్నారు.

మోదీ- పుతిన్ భేటీ

బ్రిక్స్ సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, పుతిన్ ద్వైపాక్షిక సమావేశం కూడా నిర్వహించారు. భారత్- రష్యా మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై ఇరువురు నేతలు చర్చించారు. 2030 నాటికి ఆర్థిక సహకార కార్యక్రమాన్ని అమలు చేయడం, మౌలిక వసతులు, ఇంధనం, సాంకేతికత, రక్షణ, సాంస్కృతిక రంగాల్లో సహకారాన్ని పెంచడంపై మాట్లాడారు పశ్చిమాసియా, నల్ల సముద్ర ప్రాంతాల్లో కొనసాగుతున్న పరిణామాలపైనా ఇరువురు నేతలు చర్చించారు. ఈ పరిణామాల ప్రభావం సముద్ర వాణిజ్యం, భారతీయ నావికుల భద్రతపై పడుతోందని భారత విదేశాంగ శాఖ తెలిపింది. వివాదాలకు చర్చలు, దౌత్యమే పరిష్కార మార్గాలని మోదీ మరోసారి స్పష్టం చేశారు. శాంతి ప్రయత్నాలకు భారత్ తన వంతు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. ఇక బ్రిక్స్ సదస్సు ముగిసిన అనంతరం పుతిన్ దిల్లీ నుంచి బయలుదేరారు. రెండు రోజుల సదస్సులో ఆయన పలు సమావేశాల్లో పాల్గొన్నారు. బ్రిక్స్ దేశాలు ఆర్థికంగా మరింత బలపడటంతో పాటు ప్రపంచ సమస్యలపై తమదైన విధానంతో ముందుకు వెళ్లాలన్న రష్యా ఆలోచనను ఆయన తాజా ప్రతిపాదనలు స్పష్టం చేశాయి.

ఎర్రచందనం స్మగ్లర్లను పట్టుకున్న సిబ్బందికి డిప్యూటీ సీఎం పవన్ అభినందనలు

విధి నిర్వహణలో గాయపడిన సిబ్బందికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఎర్రచందనం అక్రమ రవాణాను ఏమాత్రం ఉపేక్షించబోమని అన్నారు. అటవీ సంపదను దోచుకునే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదని పేర్కొన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో అటవీ సిబ్బంది గాయపడడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు చెప్పారు. అటవీ నేరాల నియంత్రణ విషయంలో కూటమి ప్రభుత్వం దృఢంగా వ్యవహరిస్తుందని వెల్లడించారు. అన్నమయ్య జిల్లా రొంపిచెర్ల మండలం బొమ్మాయిగారి పల్లి గ్రామ సమీపంలో ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు 'ఆపరేషన్ అరణ్య' చేపట్టారు. ఈ క్రమంలో ఎర్రచందనం స్మగ్లర్లతో వెళ్తున్న వాహనాన్ని అటవీ శాఖ సిబ్బంది అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారిపై స్మగ్లర్లు దాడి చేశారు. ఈ సందర్భంగా అటవీ శాఖ సిబ్బంది గాయపడ్డారు. అయినా.. ఇద్దరు స్మగ్లర్లను పట్టుకున్నారు. అలాగే ఎర్రచందనం దుంగలు, తూకం యంత్రం, రంపం బ్లేడ్, గొడ్డళ్లతోపాటు అక్రమ రవాణాకు ఉపయోగించిన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కె. ప్రకాష్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు పి. రెడ్డి ప్రసాద్, కె. ప్రతాప్‌తోపాటు వాహనం డ్రైవర్ చరణ్‌కు గాయాలయాయి. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను అధికారులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పోస్ట్ చేశారు.

హైదరాబాద్‌లో డ్రంకెన్ డ్రైవ్.. 292 మందిపై కేసులు

550 మధ్య బీఏసీ పాయింట్లు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన 292 మందిని చట్టపరమైన చర్యల్లో భాగంగా కోర్టు ముందు హాజరుపరచనున్నట్లు వెల్లడించారు. మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు హెచ్చరించారు. డ్రంకెన్ డ్రైవ్ కారణంగా ప్రమాదం జరిగి ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగితే.. బీఎన్ఎస్ సెక్షన్ 105 కింద కేసు నమోదు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేరానికి గరిష్టంగా 10 ఏళ్ల వరకూ జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. గత వారం డ్రంకెన్ డ్రైవింగ్‌కు సంబంధించిన 681 కేసులను కోర్టులు పరిష్కరించగా, 18 మందికి జరిమానాతో పాటు జైలు శిక్ష విధించారు. మరో ఏడుగురికి జరిమానాతో పాటు సోషల్ సర్వీస్ శిక్ష విధించగా, మిగిలిన 656 మందికి జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు.

రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్ వచ్చింది : సీఎం రేవంత్ రెడ్డి

రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఉండాలని నిర్ణయించామని, హైదరాబాద్‌తోనే తన అనుబంధం ముడిపడి ఉందని రోశయ్య చెప్పేవారని సీఎం వెల్లడించారు. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం : ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో గల్లాపెట్టె వ్యవహారం ఆర్యవైశ్యులకే ఇచ్చామని అన్నారు. ఆర్థికలావాదేవీల్లో సలహాల కోసం ఆర్యవైశ్యులనే అడుగుతారని, సీఎంలు ఎంతమంది మారినా ఆర్థికమంత్రిగా రోశయ్యనే ఉన్నారని, రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్ వచ్చిందని కొనియాడారు. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలమని సూచించారు. ఆర్యవైశ్యుల బిడ్డ గాంధీ అంటే ప్రపంచంలో తెలియనివారు లేరని, ఆంధ్ర రాష్ట్ర కోసం ప్రాణత్యాగం పొట్టి శ్రీరాములు ఆర్యవైశ్యుడేనని గుర్తు చేశారు. "ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారు. కాంగ్రెస్ హయాంలో గల్లాపెట్టె వ్యవహారం ఆర్యవైశ్యులకే ఇచ్చాం. ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తా. ఆర్యవైశ్యుల సమస్యలు నేను పరిష్కరిస్తాను. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం. ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారు. పేదరికం ఉన్నా ఆర్యవైశ్యులు కడుపులో దాచుకుంటారు. ఆర్యవైశ్యులు ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుస్తున్నారు

స్థానిక నేతలపై పరోక్షంగా విమర్శలు గుప్పించిన మాజీ మంత్రి

చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్‌ను వీడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. "మేము కాంగ్రెస్‌లోనే పుట్టాం, కాంగ్రెస్‌లోనే పెరిగాం. మాకు వేరే పార్టీలోకి వెళ్లాలనే ఆలోచన లేదు" అని కొండా సురేఖ తేల్చిచెప్పారు. గతంలో కొన్ని తప్పనిసరి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌లోకి వెళ్లాల్సి వచ్చిందని అన్నారు. తమను ఎవరూ బయటకు పంపలేదని గుర్తుచేశారు. భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోనూ కాంగ్రెస్ టికెట్‌పైనే పోటీ చేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మంత్రివర్గం నుంచి తనను తొలగించడంపై మాట్లాడుతూ.. పదవి పోయినందుకు వ్యక్తిగతంగా ఎలాంటి బాధ లేదని, కానీ ఎందుకు తొలగించారో కారణం చెప్పకపోవడం ఆవేదన కలిగించిందని అన్నారు. మంత్రి పదవి ఒక అలంకారం మాత్రమేనని, తనకు అప్పగించిన మూడు శాఖలను ఎలాంటి అవినీతికి తావులేకుండా నడిపించానని తెలిపారు. పార్టీ మార్పు ప్రచారం నేపథ్యంలో అధిష్ఠానం నుంచి తనకు ఫోన్లు వచ్చాయని, తాను పార్టీ వీడటం లేదని వారికి స్పష్టం చేశానని సురేఖ వెల్లడించారు. ఈ క్రమంలో తన భర్త కొండా మురళికి త్వరలో పదవి ఇస్తామనే సంకేతాలు కూడా అధిష్ఠానం నుంచి వచ్చాయని ఆమె తెలిపారు. రానున్న ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున మళ్లీ గెలిచి, మంత్రిగా తిరిగి వస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 24 నుంచి 25 డివిజన్లలో కాంగ్రెస్‌ను గెలిపించడమే తమ లక్ష్యమని ప్రకటించారు. ఈ సందర్భంగా స్థానిక నేతలపై ఆమె పరోక్షంగా విమర్శలు గుప్పించారు. కనీసం కార్పొరేటర్‌గా కూడా గెలవలేని వారు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వైఎస్ఆర్ మరణం తర్వాత స్థానికంగా ఉన్న కొందరు "గుంటనక్కలు" తమను మోసం చేశారని ఆరోపించారు. అప్పటి మంత్రిని ఓడించేందుకే కేసీఆర్ తనకు వరంగల్ తూర్పు టికెట్ ఇచ్చారని గుర్తుచేశారు. తాము పరకాలను వీడిన తర్వాత చల్లా ధర్మారెడ్డి అక్రమంగా డబ్బు సంపాదించారని కూడా సురేఖ ఆరోపణలు చేశారు.

బ్రిక్స్‌లో కొత్త బీమా వ్యవస్థ- పుతిన్ కీలక ప్రతిపాదన

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ బ్రిక్స్ వేదికగా కీలక ప్రతిపాదనలు చేశారు. బ్రిక్స్ దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని మరింత పెంచే దిశగా కొత్త బీమా వ్యవస్థ, ధాన్యం మార్కెట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆర్థిక, భద్రతా సవాళ్లను ఎదుర్కోవాలంటే బ్రిక్స్ దేశాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పుతిన్ అన్నారు. దిల్లీలో జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు ముగింపు సమావేశంలో పుతిన్ ఈ ప్రతిపాదనలు చేశారు. ప్రస్తుతం ఉన్న అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థపై బాహ్య ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, బ్రిక్స్ దేశాలు తమకంటూ స్వతంత్ర మార్గాలను ఏర్పాటు చేసుకోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. పెట్టుబడులు, కార్మికులు, సాంకేతికతకు



సంబంధించి స్వతంత్ర మార్గాలు తమకు ఉన్నాయని, ఇతరుల ఒత్తిళ్లను ఎదుర్కొంటూనే ముందుకు సాగగలమని చెప్పారు.

బీమా వ్యవస్థ ఎందుకు?

రష్యాపై అమెరికా సహా పాశ్చాత్య దేశాలు విధించిన ఆంక్షల ప్రభావం ఆ దేశ చమురు ఎగుమతులపై పడింది. ముఖ్యంగా రష్యా నుంచి ముడి చమురును తీసుకెళ్లే నౌకలకు బీమా విషయంలో ఆంక్షలు సమస్యగా మారాయి. నిర్ణయించిన ధర పరిమితికి లోబడి కొనుగోలు చేసిన రష్యా చమురును మాత్రమే తీసుకెళ్లే నౌకలకు పాశ్చాత్య బీమా సంస్థలు సేవలు అందించే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో బ్రిక్స్ దేశాల మధ్య కొత్త బీమా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్న రష్యా ప్రతిపాదన ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఈ వ్యవస్థ ఎలా పనిచేస్తుంది? ఏ దేశాలు ఇందులో భాగస్వామ్యం అవుతాయి? అనే విషయాలపై పుతిన్ పూర్తి వివరాలు వెల్లడించలేదు. రష్యా ప్రతిపాదనను ఇతర సభ్య దేశాలు కూడా ఉపయోగించుకోవచ్చని ఆయన చెప్పారు.

ఏపీకి 'అల్పపీడనం' ముప్పు - నేడు ఆ జిల్లాల్లో భారీ వర్షాలు! - అప్రమత్తమైన ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయని చెప్పింది. దక్షిణ కోస్తాలో ఓ మోస్తరు వానలు, రాయలసీమలో కొన్ని చోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కోనసీమ జిల్లా మలికిపురంలో అత్యధికంగా 79.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గుంటూరులోని శారదా కాలనీలో 50.18 మిల్లీమీటర్లు, ఎన్టీఆర్ జిల్లా గుణదలలో 49, కృష్ణా జిల్లా నందమూరులో 38.5, పోలవరం జిల్లా కూనవరంలో 32.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వివరించింది. తిరుమలలో భారీ వర్షం: శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్న వేళ తిరుమలలో భారీ వర్షం కురిసింది. తిరుమల వ్యాప్తంగా రోడ్లపై నీరు ప్రవహించింది. ఇటీవల వరుణయాగం పూర్తిచేసుకున్న అనంతరం శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. గంటపాటు వర్షం కురవడంతో రోడ్లన్నీ నీటి ప్రవాహంతో కనిపించాయి. భక్తులు ఆలయ సమీపంలోని వాహన మండపం, రాంభగీచ ఎదురుగా ఉన్న షెడ్లలో తలదాచుకున్నారు. కొన్ని రోజులుగా ఎండవేడిమితో ఇబ్బంది పడుతున్న భక్తులు వర్షంతో ఉపశమనం పొందారు. కోనసీమలో జోరువాన: అల్పపీడనం ప్రభావంతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో వర్షం దంచికొట్టింది. శనివారం జిల్లావ్యాప్తంగా సగటున 37.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో జిల్లాలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అంబాజీపేట ఆర్టీసీ బస్టాండ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆయుర్వేద వైద్యశాలల ముందు భారీగా వర్షపు నీరు నిలిచింది. అంబాజీపేట ఉద్యాన పరిశోధన కేంద్రం సమీపంలో అమలాపురం- రావుల పాలెం ప్రధాన రహదారిపై చెట్టు కుప్పకూలింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారు. పొల్లూరు జలపాతం ప్రమాదకర స్థాయిలో: అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీలో ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నాయి. కొయ్యూరు, ముంచింగిపుట్టు, జీకే వీధి, పెదబయలు మండలాల్లో ఎడతెరిపిలేని వానలతో జనజీవనం స్తంభించింది. శనివారం కొయ్యూరులో 36.4 మిల్లీమీటర్లు, ముంచింగిపుట్టులో 28.6, జీకే వీధిలో 26.6, పెదబయలులో 19.4, చింతపల్లి 18.8, అరకులోయలో 12.2, పాడేరులో 7.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు జిల్లా వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పొల్లూరు జలపాతం ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. జలపాతం వద్ద పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. నీటమునిగిన నిడదవోలు బస్టాండ్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు బస్టాండ్ జలమయమైంది. చిన్నపాటి వర్షం కురిసినా బస్టాండ్‌లో నీరు నిలబడిపోతుంది. మురుగునీరుతో పాటు కలిసిపోయి ప్రాంగణంలో ప్రవహించడంతో ప్లాట్‌ఫామ్‌ల్లోకి చేరుకునేందుకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్ల తరబడి ఇదే సమస్య వేధిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. గతంలో ఓసారి స్థానిక ఎమ్మెల్యే, మంత్రి

కందుల దుర్గేష్ బస్టాండ్ నీట మునిగినప్పుడు పరిశీలించారు. సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించినా ఇప్పటికీ ఎలాంటి ఫలితం లేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి బస్టాండ్‌లో వాన నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి: అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పోలీస్, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి అనిత సూచించారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి విపత్తుల సంస్థ, ఆర్ టీజీఎస్ అందించే సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటేందుకు ప్రయత్నించవద్దన్నారు. ప్రమాదకర ప్రాంతాల్లో రాకపోకలను నిలిపివేయాలని హోంమంత్రి దిశానిర్దేశం చేశారు.

భారత్ పై దాడి చేయాలనే ఆలోచన వస్తే- శత్రువుల వెన్నులో వణుకు పుట్టేలా ప్రధాని మోదీ చేశారు

మొదటి పేజి తరువాయి

2014లో భారత్ 'ఫ్రాజైల్ ఫైవ్' (బలహీనమైన ఐదు దేశాలు) జాబితాలో ఉండగా, నేడు అగ్రశ్రేణి కలిగిన ఐదు దేశాల్లో ఒకటిగా నిలిచిందని తెలిపారు. నేడు ప్రపంచ దేశాలతో భారత్ కు ఉన్న రత్నాలు, ఆభరణాల వ్యాపార సంబంధాలకు దాదాపు 6,000 సంవత్సరాల నాటి సుదీర్ఘమైన చరిత్ర ఉందని షా పేర్కొన్నారు. ఆదివారం ముంబయిలో జరిగిన 52వ ఇండియా జెమ్ అండ్ జ్యువెలరీ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న షా ఈ మేరకు ప్రసంగించారు. "ల్యాబ్ గ్రోన్ డైమండ్ల(కృత్రిమ వజ్రాలు) వ్యవస్థపై భారతీయులకు పట్టు ఉండాలి. దీనికి అవసరమైన మౌలిక సదుపాయాలు, సామర్థ్యాలు మన వద్ద ఉన్నాయి. పరిమాణం పరంగా చూస్తే, ల్యాబ్-గ్రోన్ డైమండ్ల మార్కెట్ ప్రస్తుత వజ్రాల మార్కెట్ కంటే దాదాపు 50 రెట్లు విస్తరించే అవకాశం ఉంది. కాబట్టి ఇది మన దేశానికి ఒక గొప్ప అవకాశం అని చెప్పవచ్చు. వీటన్నింటికీ మించి దేశాన్ని ముందుకు నడిపించేందుకు సమర్థులైన పారిశ్రామికవేత్తలు మన దేశంలో ఉన్నారు. వజ్రాలను తయారు చేసే యంత్రాల ఉత్పత్తి నుంచి, ఆభరణాల రూపకల్పన, బ్రాండ్‌లను అభివృద్ధి చేయడం, ప్రపంచవ్యాప్తంగా భారతీయ కంపెనీల షోరూమ్‌లను తెరవడం వరకు ప్రతి ఒక్క అడుగు భారతీయ హస్తాల్లోనే ఉండాలి."

– అమిత్ షా, కేంద్ర హోం మంత్రి

'డీకాలనైజేషన్ అంటే గతాన్ని తుడిచిపెట్టడం కాదు'

డీకాలనైజేషన్ అంటే కేవలం గతాన్ని తుడిచిపెట్టడం మాత్రమే కాదని, సత్యాన్ని భారతీయ కోణంలో ప్రామాణికంగా అందించడమేనని అమిత్ షా స్పష్టం చేశారు. దేశ చరిత్ర, సంప్రదాయాలు, భాషలు, పురావస్తు గ్రంథాలను కాపాడుకోవాలని, అలాగే వాటిని ప్రజల చెంతకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ వారు జ్ఞానాన్ని, అధికారాన్ని ఒకదానితో ఒకటి ముడిపెట్టారని, ఆ ఫ్రేమ్‌వర్క్ నుంచి జ్ఞానాన్ని విముక్తం చేయడమే ఇప్పుడు మన ముందున్న కర్తవ్యమని షా వ్యాఖ్యానించారు. ఒక దేశం ఎంత శక్తిమంతమైనదైనప్పటికీ, అది తన జ్ఞాపకాలు, చరిత్ర, సంప్రదాయాలు, సంస్కృతి, భాషలు, పురాతన గ్రంథాలను కాపాడుకోవడంలో విఫలమైతే ఎక్కువ కాలం మనుగడ సాధించలేదని స్పష్టం చేశారు. ఆదివారం, ముంబయిలోని ఆసియాటిక్ సొసైటీలో 'గణేశ్ జ్ఞానార్థి' ప్రదర్శన ప్రారంభోత్సవంలో ఆయన ఈ మేరకు ప్రసంగించారు. "నిజమైన జ్ఞానం ఎన్నడూ ఒక సిద్ధాంతానికి బందీ కాకూడదు. దాన్ని ఏ విధంగానైనా బంధిస్తే, అసలు జ్ఞానానికున్న అర్థాన్నే మార్చినట్లు అవుతుంది. కాబట్టి జ్ఞానం, దాని ప్రకటన స్వేచ్ఛగా, నిరభ్యంతరంగా ఉండాలి. చాలా కాలంగా భారతీయ జ్ఞానాన్ని వలసవాద దృక్పథంతోనే వివరించారు. ఫలితంగా భారతీయుల్లో ఒక రకమైన ఆత్మన్యూనతా భావం ఏర్పడింది. ఆసియాటిక్ సొసైటీ వంటి సంస్థలు ఈ జ్ఞానాన్ని పరిరక్షించి దేశం, ప్రపంచ శ్రేయస్సు కోసం ఉపయోగించడానికి సహాయపడతాయి."

– అమిత్ షా, కేంద్ర హోం మంత్రి

ఈ సందర్భంగా, బీజేపీ నాయకుడు వినయ్ సహస్రబుద్ధే నేతృత్వంలోని 'ఆసియాటిక్ సొసైటీ' నూతన కమిటీకి షా ఒక సూచన చేశారు. సంస్థ వద్ద ఉన్న విస్తారమైన సమాచార భాండాగారాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. అలాగే, భారతీయ కోణంలో చారిత్రక పరిశోధనలు సాగించేందుకు వారిని ఈ సంస్థకు ఆహ్వానించాలని సూచించారు. రెండు శతాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన ఈ సొసైటీలోని గ్రంథాలు, పత్రాలను డిజిటలైజ్ చేసి, దేశంలోని ఇతర గ్రంథాలయాలతో ఎలక్ట్రానిక్ పద్ధతిలో పంచుకోవాలని పిలుపునిచ్చారు. భారతీయ వారసత్వాన్ని పరిరక్షించే సంస్థలు, గ్రంథాలను అనుసంధానించే ఒక ఉమ్మడి వేదికను సృష్టించాలని, దానికి ఆసియాటిక్ సొసైటీ ప్రముఖ పాత్ర పోషించాలని ఆయన ప్రతిపాదించారు.

దేశంలోనే తొలిసారిగా అమరావతిలో 'క్వాంటమ్ బయో వ్యాలీ' - ప్రకటించిన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

శ్రీవారి ప్రసాదాన్ని బహూకరించారు. దేశంలోనే తొలిసారిగా అత్యాధునిక సాంకేతికత, జీవశాస్త్ర పరిశోధనల కలయికతో "అమరావతి క్వాంటం బయో వ్యాలీ"ని ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్ర రాజధానిలో ఏర్పాటు కానున్న ఈ ప్రాజెక్టు, దేశ ఆరోగ్య, పరిశోధన రంగాలకు సరికొత్త దిక్సూచిగా మారనుందని సీఎం పేర్కొన్నారు. పెరిమెంటల్ బయాలజీలను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ క్వాంటం బయో వ్యాలీ ప్రధాన లక్ష్యమని సీఎం వివరించారు. దీన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రపంచ బయో ఎకానమీలో 111 మిలియన్ డాలర్ల వాటాతో ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం అగ్రశ్రేణి ఐదు రాష్ట్రాల్లో ఒకటిగా ఉందని, రాబోయే 10 ఏళ్లలో గ్లోబల్ బయోఎకానమీ పవర్ హౌస్ గా మారుతుందని చెప్పారు. విజయవాడలో క్రిటికల్ కేర్ బ్లాకులు మరియు ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లాబొరేటరీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. అత్యాధునిక వైద్య సదుపాయాలు: రూ. 249 కోట్ల వ్యయంతో క్రిటికల్ కేర్ బ్లాకులు, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లాబొరేటరీల ప్రారంభంతో అత్యవసర పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు మరింత చేరువకానున్నాయని సీఎం అన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో 500 క్రిటికల్ కేర్ బెడ్లు, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, అల్ట్రాసౌండ్ సదుపాయాలు పాటు కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, న్యూరోసర్జరీ వంటి కీలక వైద్య విభాగాల్లో సేవలు కూడా అందుబాటులోకి వచ్చాయన్నారు. పంచసూత్రాల రాజధానిగా అమరావతి: అమరావతి గురించి లద్దాఖ్‌లోనూ ప్రస్తావనకు వచ్చిందని సీఎం హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఎక్కడికి వెళ్లినా అమరావతి గురించే చర్చ జరిగే రోజు వస్తుందన్నారు. అమరావతిని ప్రపంచంలోనే ప్రత్యేక నగరంగా, భవిష్యత్తు, సాంకేతికతకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. నో పోల్ సిటీగా, బ్లూ సిటీ, గ్రీన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ, డీప్ టెక్నాలజీ సిటీగా రాజధాని నగరాన్ని నిర్మిస్తున్నామన్నారు. యువత శారీరక శ్రమతో పాటు సాంకేతిక నైపుణ్యాలను జోడించి 'స్మార్ట్ వర్క్' చేయడం ద్వారా గ్లోబల్ లీడర్లుగా ఎదగాలని కోరారు. ఏఐ రంగంలో నిపుణులుగా తీర్చిదిద్దేందుకు యువతకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని సీఎం తెలిపారు. స్మార్ట్ వర్క్‌తోనే ఒత్తిడి దూరం: వంట గదినే ఫార్మసీగా, ఆహారాన్నే ఔషధంగా మార్చుకోవాలని యువతకు సీఎం సూచించారు. యోగా, ప్రాణాయామం, ధ్యానం వంటివి నిత్యజీవితంలో భాగం చేసుకోవాలన్నారు. ఒత్తిడిని దూరం చేసుకుని స్మార్ట్ వర్క్ చేయాలని వివరించారు. సాంప్రదాయ ఆరోగ్య పద్ధతులను పాటిస్తూనే, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా వైద్యారోగ్య రంగంలో మరింత మెరుగైన సేవలు అందించగలమని పేర్కొన్నారు. రాష్ట్ర వైద్యారోగ్య రంగానికి నిధులు కేటాయిస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డాలకు కృతజ్ఞతలు సీఎం చంద్రబాబు తెలిపారు. నడ్డా నాయకత్వంలో దేశ ప్రజల ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందని నాకు నమ్మకం ఉందన్నారు. వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు: గత 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం వైద్య రంగంలో అనేక విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చిందని సీఎం అన్నారు. దేశంలో వైద్యవిద్య సీట్ల సంఖ్య 51,000 నుంచి రెండింతలకు పైగా పెంచారన్నారు. కొవిడ్ సమయంలో ప్రపంచానికి వ్యాక్సిన్ అందించిన ఘనత భారతదేశానికి, ప్రధాన మోదీకే దక్కుతుందని చంద్రబాబు అన్నారు. మంగళగిరి ఎయిమ్స్ ను అభివృద్ధి చేస్తున్నారన్నారు. జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు మందులు అందుతున్నాయని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ కార్డుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఫార్మా రంగానికి ఏపీ చిరునామాగా మారిందని పేర్కొన్నారు. అదేవిధంగా 'మెడ్‌టెక్ పార్క్' ద్వారా వైద్య పరికరాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నామన్నారు. కేంద్ర సహకారం, రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం, ప్రజల భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో దేశంలోనే నంబర్ 1గా నిలుపుతామని సీఎం తెలిపారు. జనవరి 1 నుంచి హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్: రామాయణంలో లక్ష్మణుడి ప్రాణాలు కాపాడేందుకు హనుమంతుడు సంజీవని పర్వతాన్ని తీసుకువచ్చినట్లే, పేదల ముంగిటకే అంతర్జాతీయ వైద్య పరిజ్ఞానాన్ని సంజీవని రూపంలో తెస్తున్నామన్నార. జనవరి 1 నుంచి ప్రజల ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తామని తెలిపారు. వ్యాధుల ముందస్తు అంచనా, నివారణ, చికిత్స, వైద్య ఖర్చులు తగ్గించడమే ఈ ప్రాజెక్టు లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. "ఎక్స్"లో నడ్డాకు సీఎం కృతజ్ఞతలు: అమరావతి క్వాంటం బయో వ్యాలీ ప్రాజెక్టుకు పూర్తి మద్దతు ఇస్తామని, దేశవ్యాప్తంగా 'సంజీవని' ఆరోగ్య కార్యక్రమాన్ని అమలు చేయడంపై పరిశీలిస్తామని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి జేపీ నడ్డాకు ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. "రాష్ట్రవ్యాప్తంగా 10 క్రిటికల్ కేర్ బ్లాకులు,12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లను ప్రారంభించేందుకు విజయవాడలో మాతో కలిసినందుకు ధన్యవాదాలు. ప్రధాని మోదీ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ ఎన్డీయే ప్రభుత్వం ఆరోగ్య, సుసంపన్న ఏపీ కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు.

బ్రిక్స్ పగ్గాలు చైనాకు- ఇకపై ఫలితాలు చూపించాల్సిందే'- బ్రిక్స్ ముగింపు సమావేశంలో ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

బ్రిక్స్ కేవలం కొన్ని దేశాలు కలిసి పనిచేసే వేదిక మాత్రమే కాదని, ప్రపంచ సమస్యలకు పరిష్కారాలు వెతికే వ్యవస్థగా మారుతోందని పేర్కొన్నారు.

ఫలితాలు కనిపించాలి!

బ్రిక్స్ సదస్సులో తీసుకున్న నిర్ణయాలను ఇకపై కాలపరిమితితో అమలు చేయాల్సిన అవసరం ఉందని మోదీ స్పష్టం చేశారు. నిర్ణయాలు, ప్రకటనలు కేవలం ఫైళ్లలో ఉండిపోకూడదని, ప్రజలకు నేరుగా ఉపయోగపడేలా వాటిని అమలు చేయాలని అన్నారు. చివరి స్థాయిలోనూ ఫలితాలు కనిపించేలా కలిసి పనిచేయాలని బ్రిక్స్ దేశాలకు పిలుపునిచ్చారు. ప్రపంచం ఇప్పుడు బ్రిక్స్ నుంచి కేవలం ఆలోచనలు, హామీలను మాత్రమే ఆశించడం లేదని అన్నారు. స్పష్టమైన ఫలితాలను కోరుకుంటోందని, బ్రిక్స్ మూడో దశాబ్దంలోకి అడుగుపెడుతున్న సమయంలో ఈ అంచనాలను అందుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. కీలక ఖనిజాలు, సరఫరా వ్యవస్థల విషయంలో బ్రిక్స్ దేశాల మధ్య సహకారం మరింత పెరగాల్సిన అవసరం ఉందని మోదీ చెప్పారు. బ్రిక్స్ లాజిస్టిక్స్ సప్లై చైన్ కోఆపరేషన్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా సరఫరా వ్యవస్థలను మరింత నమ్మకంగా, బలంగా మార్చుకోవచ్చని తెలిపారు. కీలక ఖనిజాలు ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు చాలా ముఖ్యమైనవిగా మారుతున్నాయని అన్నారు. ఇంధన భద్రతతో పాటు తక్కువ కాలుష్యంతో కూడిన సాంకేతికతల అభివృద్ధిలో వీటి పాత్ర కీలకమని చెప్పారు. వనరులు ఉన్న దేశాల హక్కులను గౌరవిస్తూ సరఫరా వ్యవస్థలను నమ్మకంగా, వైవిధ్యంగా, స్థిరంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

టెక్నాలజీ విషయంలో అందరికీ అవకాశం!

టెక్నాలజీ, కీలక ఖనిజాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం బ్రిక్స్ దేశాల ఉమ్మడి అభివృద్ధికి అడ్డంకిగా మారే అవకాశం ఉందని మోదీ హెచ్చరించారు. సాంకేతికతను అందిపుచ్చుకునే విషయంలో అందరికీ సమాన అవకాశాలు ఉండాలని అన్నారు. ఇదే సమయంలో కొత్త ఆవిష్కరణలకు బ్రిక్స్ ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. బ్రిక్స్ ఇంక్యుబేటర్ నెట్‌వర్క్ ద్వారా స్టార్టప్‌లు, ఇంక్యుబేటర్లను అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. కొత్త ఆలోచనలు, పెద్ద స్థాయిలో అమలు చేయగల పరిష్కారాలను ప్రోత్సహించేందుకు బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్‌ను ప్రతిపాదించినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంలోనూ టెక్నాలజీని మరింత సమర్థంగా ఉపయోగించుకునేలా బ్రిక్స్ నెట్‌వర్క్ ఆన్ డిజిటల్ అగ్రికల్చర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మోదీ తెలిపారు. కృత్రిమ మేధ, భౌగోళిక సాంకేతికత, డిజిటల్ మౌలిక వసతులను రైతుల అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకోవడమే దీని లక్ష్యమన్నారు. గ్లోబల్ సౌత్ దేశాల్లో బ్రిక్స్‌పై నమ్మకం పెరుగుతోందని మోదీ చెప్పారు. ఆయా దేశాల గొంతుకను వినడం, వారి అనుభవాలను గౌరవించడం, వారికోసం మాత్రమే కాకుండా వారితో కలిసి పరిష్కారాలను రూపొందించడం వల్లే ఈ నమ్మకం పెరిగిందన్నారు.

బ్రిక్స్ బలం వైవిధ్యంలోనే!

వేర్వేరు దేశాలు, వేర్వేరు పరిస్థితులు ఉన్నప్పటికీ సహకారంతో ముందుకు సాగడమే బ్రిక్స్ ప్రత్యేకత అని ప్రధాని అన్నారు. వైవిధ్యమే తమ బలం అని పేర్కొన్నారు. ఈ సహకారం మానవాళికి ఉపయోగపడేలా ఉండాలని ఆకాంక్షించారు. సదస్సులో పాల్గొన్న దేశాల నేతలు, ప్రతినిధులకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. వారి సూచనలు, ఆలోచనలు బ్రిక్స్ సహకారానికి

కోల్ ఇండియా తరహాలో సింగరేణి కార్మిక సంఘాలకు సమానత్వం కల్పించాలి

శ్రీరాంపూర్.: సింగరేణి సంస్థలో కొత్త గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించి ఫలితాలు ప్రకటించే వరకు కోల్ ఇండియా తరహాలో జాతీయ కార్మిక సంఘాలకు సమాన హోదా,సమాన ప్రాతినిధ్యం,సమాన అవకాశాలు కల్పించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్ డిమాండ్ చేసింది.శ్రీరాంపూర్ ఏరియాలో ఆదివారం బీఎంఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ..సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు ఇప్పటివరకు ఏడుసార్లు నిర్వహించారని తెలిపారు.2023 డిసెంబర్ 27న జరిగిన ఏడో దఫా ఎన్నికల గుర్తింపు సంఘం పదవీకాలం 2025 డిసెంబర్ 27తో ముగిసిందన్నారు.పదవీకాలం ముగిసిన నేపథ్యంలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగే వరకు ఏ ఒక్క సంఘానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం సముచితం కాదని పేర్కొన్నారు.కోల్ ఇండియాలో అమలవుతున్న విధంగా సింగరేణిలోనూ జేబీసీసీఐ ప్రతినిధి జాతీయ కార్మిక సంఘాలన్నింటికీ సమాన హోదా కల్పించాలని కోరారు.కార్మికుల సమస్యలపై నిర్వహించే చర్చలు,సమావేశాలు ,సంప్రదింపులు, ఇతర కార్యక్రమాలకు అన్ని జాతీయ కార్మిక సంఘాలను సమానంగా ఆహ్వానించాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు సెప్టెంబర్ 14న గని మేనేజర్లు,విభాగాల అధికారులు,జనరల్ మేనేజర్ కార్యాలయాల్లో బీఎంఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.అలాగే 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగరేణి వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.వాస్తవ లాభాలపై శ్వేతపత్రం విడుదల చేసి,కార్మికుల కష్టానికి సంబంధించిన లాభాల వాటాను ప్రకటించడంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కోరారు.సింగరేణి పరిశ్రమ పరిరక్షణ,కార్మికుల సమస్యలు,12వ వేతన కమిటీ తదితర ప్రధాన అంశాలపై స్పష్టత రావాల్సి ఉందని,కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు సంఘాలు విఫలమయ్యాయని యాదగిరి సత్తయ్య విమర్శించారు.సమావేశంలో ఏరియా కార్యదర్శి రాజారాం కిరణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీలు జె తిరుపతి,అప్పాల బీరయ్య,ఆర్గనైజింగ్ సెక్రెటరీలు మిట్ట మధుకర్,కనవేని సాగర,ఆఫీస్ సెక్రెటరీ బుర్ర అరుణ్ కుమార్ గౌడ్,పిట్ సెక్రెటరీలు కొమ్మ బాపు, బొంపల్లి రమేష్,గొల్ల సురేష్,కుంట రాజు,అసిస్టెంట్ పిట్ సెక్రెటరీలు చల్ల శ్రీనివాస్,కాళహస్తి రాజరాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గణపతి ఉత్సవాలలో డీజేలకు అనుమతి లేదు

డీజే నిర్వాహకులకు బైండోవర్ జైపూర్ ఎస్సై భూమేష్

జైపూర్,: జైపూర్ మండలంలోని డీజే నిర్వాహకులు,యజమానులను జైపూర్ ఎస్సై భూమేష్ ఆధ్వర్యంలో పోలీసులు బైండోవర్ చేశారు.గణేష్ నవరాత్రులలో,నిమజ్జనం సందర్భంగా డీజేలు వినియోగించకుండా ఉండాలని వారికి స్పష్టంగా సూచించారు. నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో,ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీసులకు సహకరించాలని ఎస్సై భూమేష్ డీజే నిర్వాహకులకు తెలియజేశారు.పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఎస్సై కోరారు.

మట్టి వినాయకుల ఉచిత పంపిణీ

రెబ్బెన సెప్టెంబర్ 13 : గోలేటి: శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గోలేటి పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను ఆదివారం పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మారిన వెంకటేశ్వర్లు గత ఆరు సంవత్సరాలుగా మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. మట్టి విగ్రహాల వినియోగంతో పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు జలవనరులు కాలుష్యానికి గురికాకుండా కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు పొన్న శంకర్, కోశాధికారి మారిన చందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మిట్టకోల వెంకట నారాయణ, యువ నాయకుడు ఆడెపు నరేష్ పాల్గొన్నారు.

స్నేహితుడి కోసం చిన్నారుల ఫండ్ కలెక్షన్..

బ్లడ్ క్యాన్సర్‌తో పోరాడుతున్న రితికేశ్వర్‌కు అండగా తోటి విద్యార్థులు

మందమర్రి, సెప్టెంబర్ 13 : స్నేహితుడి ప్రాణాలు కాపాడేందుకు చిన్నారులు చేపట్టిన ఫండ్ కలెక్షన్ కార్యక్రమం పట్టణ ప్రజలను కదిలించింది. బ్లడ్ క్యాన్సర్‌తో పోరాడుతున్న తమ స్నేహితుడు రితికేశ్వర్ వైద్య ఖర్చుల కోసం తోటి విద్యార్థులు తమ వంతు బాధ్యతగా విరాళాల సేకరణకు ముందుకొచ్చారు. చిన్న వయసులోనే స్నేహభావంతో పాటు సేవా దృక్పథాన్ని చాటుతున్న విద్యార్థులను పలువురు అభినందిస్తున్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు వేనవంక నారాయణ కుమారుడు పదేళ్ల రితికేశ్వర్ బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. హైదరాబాద్‌లోని ప్రముఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడికి ఇప్పటికే పలు దఫాలుగా సుమారు రూ.45 లక్షల వరకు వైద్య ఖర్చులు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం రక్తంలో ఇన్ఫెక్షన్ కారణంగా మరో రూ.35 లక్షల వరకు చికిత్స ఖర్చు అవుతుందని వైద్యులు సూచించినట్లు పేర్కొన్నారు.రితికేశ్వర్ పరిస్థితిని తెలుసుకున్న అతని స్నేహితులు చలించిపోయారు. తమ స్నేహితుడికి అండగా నిలవాలని నిర్ణయించుకుని మందమర్రి పట్టణంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా వ్యాపార సముదాయాల్లో ఫండ్ కలెక్షన్ చేపట్టారు. చిన్నారులు స్వయంగా విరాళాలు సేకరిస్తుండటంతో పలువురు వ్యాపారులు, స్థానికులు స్పందించి తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని అందించారు.రితికేశ్వర్ చదువుతున్న పాఠశాల యాజమాన్యం, తోటి విద్యార్థులు ఇప్పటికే తమ వంతు సహాయం అందిస్తున్నారు. బాలుడి వైద్యానికి భారీగా ఖర్చవుతున్న నేపథ్యంలో మరింత మంది దాతలు ముందుకొచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని వారు కోరుతున్నారు. స్నేహం అంటే కేవలం కలిసి చదువుకోవడం, ఆడుకోవడం మాత్రమే కాదని.. కష్టకాలంలో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన స్నేహమని ఈ చిన్నారులు చాటిచెబుతున్నారు.తన కుమారుడికి మెరుగైన వైద్యం అందించేందుకు ఆర్థిక సహాయం చేయాలని రితికేశ్వర్ తండ్రి వేనవంక నారాయణ ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలను వేడుకుంటున్నారు. ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో చికిత్స అందించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రితికేశ్వర్ త్వరగా కోలుకుని మళ్లీ తమతో కలిసి చదువుకోవాలని, ఆడుకోవాలని అతని స్నేహితులు ఆకాంక్షిస్తున్నారు.

సింగరేణి 62వ వార్షిక క్రీడా, సాంస్కృతిక పోటీలు ప్రారంభం

మందమర్రి, సెప్టెంబర్ 13 : సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 62వ వార్షిక క్రీడా, సాంస్కృతిక పోటీలు ఆదివారం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మందమర్రి ఏరియాలోని సీఈఆర్ క్లబ్, సింగరేణి మైదానంలో నిర్వహిస్తున్న పోటీలను సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్, ఏఐటీయూసీ నాయకుడు ముల్కలపల్లి వెంకటేశ్వర్లు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చెస్, క్యారమ్, బాడీ బిల్డింగ్, లిఫ్టింగ్ తదితర పోటీలను ప్రారంభించారు. అనంతరం సీనియర్ పీఓ కార్తీక్ మాట్లాడుతూ ఉద్యోగుల శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసానికి సింగరేణి సంస్థ ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విధి నిర్వహణలో నిరంతరం కష్టపడే ఉద్యోగుల్లో ఒత్తిడిని తగ్గించి, నూతనోత్సాహాన్ని నింపేందుకు ప్రతి ఏడాది వార్షిక క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.క్రీడల్లో గెలుపోటములు కంటే పాల్గొనడం, క్రీడా స్ఫూర్తితో పోటీపడటం ముఖ్యమన్నారు. క్రీడలు ఉద్యోగుల మధ్య సోదరభావం, పరస్పర సహకారం, క్రమశిక్షణను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. చెస్, క్యారమ్ వంటి క్రీడలు మానసిక చురుకుదనం, ఏకాగ్రతను పెంపొందిస్తే.. బాడీ బిల్డింగ్, లిఫ్టింగ్ వంటి పోటీలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన, క్రీడా స్ఫూర్తితో ప్రతిభ కనబరిచి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీఈఆర్ క్లబ్ సెక్రెటరీ పెద్దపల్లి బాణయ్య, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ, జనరల్ కెప్టెన్ శ్రీను, క్రీడాకారులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులను పూజిద్దాం.. ప్రకృతిని కాపాడుదాం

మందమర్రి, సెప్టెంబర్ 13: పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మందమర్రి పట్టణంలోని 11వ వార్డులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 'మట్టి వినాయకులను పూజిద్దాం.. మన ప్రకృతిని కాపాడుదాం' అనే సందేశంతో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా సహజమైన మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని సూచించారు. మట్టి విగ్రహాలు నిమజ్జనం అనంతరం సహజంగా మట్టిలో కలిసిపోవడంతో నీటి కాలుష్యం తగ్గడంతో పాటు జలచరాలు, పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు.'ఒక్క కుటుంబంఒక్క మట్టి వినాయకుడు' అనే సంకల్పంతో ప్రతి కుటుంబం పర్యావరణహిత వినాయక చవితిని నిర్వహించాలని పిలుపునిచ్చారు. మట్టి వినాయకుడి ప్రాధాన్యతను కుటుంబ సభ్యులు, స్నేహితులు, పొరుగువారికి వివరించి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని కోరారు. వినాయక చవితి సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, పూజా సామగ్రిని నీటిలో వేయకుండా తగిన విధంగా నిర్వహించాలని సూచించారు."మన భక్తి ప్రకృతికి హాని చేయకూడదు. మట్టి వినాయకుడిని పూజిద్దాం.. నీటి కాలుష్యాన్ని అరికడదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం.. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందిద్దాం" అని అజీమొద్దీన్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజకుమార్, జిల్లా కార్యదర్శి గాండ్ల సంజీవ్ పటేల్, గోపాల్, చిలుముల రాజు, కుమార్, సోమమ్మ, లచ్చుమ్మ, పుష్పదేవమ్మ, లక్ష్మి, రాధ, శోభారాణి, పరమేశ్వరి, లావణ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి రామన్ కాలనీ ఫ్లైఓవర్‌పై గుంతలు

పదేపదే మరమ్మతులు.. శాశ్వత పరిష్కారంపై ఎదురుచూపులు

మందమర్రి, సెప్టెంబర్ 13 : మందమర్రి రామన్ కాలనీ సమీపంలో రైల్వే ట్రాక్‌పై నిర్మించిన ఫ్లైఓవర్‌పై పలుచోట్ల గుంతలు ఏర్పడటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిలవడంతో సమస్య మరింత తీవ్రమవుతోందని స్థానికులు చెబుతున్నారు .ఫ్లైఓవర్ ప్రారంభమైనప్పటి నుంచి పలు సందర్భాల్లో రహదారిపై మరమ్మతులు చేపట్టినప్పటికీ, కొంతకాలానికి మళ్లీ గుంతలు ఏర్పడుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. దీంతో తరచూ మరమ్మతులు చేపట్టడం కంటే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.అదేవిధంగా ఫ్లైఓవర్‌కు ఇరువైపులా ఉన్న ప్రహరీ గోడల్లోనూ పలుచోట్ల పగుళ్లు కనిపిస్తున్నాయి. వాటికి సిమెంట్‌తో మరమ్మతులు చేపడుతున్నప్పటికీ, పగుళ్లకు గల కారణాలను సాంకేతికంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఫ్లైఓవర్‌పై గుంతలు ఏర్పడటానికి గల కారణాలపై సమగ్రంగా పరిశీలన అవసరమని ప్రజలు అంటున్నారు. నిర్మాణ నాణ్యత, వర్షపు నీటి పారుదల, నిర్వహణ తదితర అంశాలను సంబంధిత అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.రాత్రివేళలు, వర్షాల సమయంలో గుంతలు స్పష్టంగా కనిపించ కపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి ఫ్లైఓవర్ పరిస్థితిని పూర్తిస్థాయిలో పరిశీలించి, అవసరమైన చోట నాణ్యమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

వినాయకుడి ఎత్తు పెరిగింది... భక్తి గొంతు దిగింది!



మంచిర్యాల, సెప్టెంబర్ 13: నాలుగడుగుల విగ్రహాన్ని చూసి మురిసిపోయే రోజులు పోయి, ఇప్పుడు ఏకంగా ఆకాశాన్ని తాకే విగ్రహాల కోసం అడుగులు పడుతున్నాయి. వీధికి ఒకరు పోటీ పడి మరీ ఎనిమిది, పది అడుగుల వినాయకులను తెస్తుంటే... చూసేవాళ్లకు దేవుడిపై భక్తి పుడుతుందో లేదో కానీ, రేపటి నిమజ్జనానికి ఈ బండ మోయడం ఎలా అన్న గుబులు మాత్రం నిర్వాహకుల మొహాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. అసలు ఈ ఎత్తుల పోటీ ఎక్కడికి దారితీస్తోంది? పక్క వీధివాడు ఆరడుగుల విగ్రహం పెడితే, మనవాడు ఎనిమిదడుగులు తెచ్చి పరువు నిలబెట్టుకోవాలట. దేవుడి ముందు అందరూ సమానమే అంటారు, కానీ విగ్రహాల విషయంలో మాత్రం 'మావినాయకుడే పొడవు' అనే కొత్త కొలత తెరపైకి వచ్చింది. లంబోదరుడి బొజ్జ ఎంత పెద్దదో కాదో కానీ, మన అహంకారానికి తెచ్చే విగ్రహాల ఎత్తు మాత్రం రోజురోజుకూ పెరిగిపోతోంది. తీసుకెళ్లేటప్పుడేమో ట్రాఫిక్ జామ్‌లు, రోడ్డు మధ్యలో తగులుకునే కరెంటు తీగలు, లారీ వెనకాల జనం పడే పాట్లు చూడలేం. ఆఖరికి నిమజ్జనానికి వెళ్లేసరికి ఆ విగ్రహాల చేతులో కాలో విరిగిపోవడం పరిపాటిగా మారింది. దేవుడి విగ్రహానికి అప్పుడే యాక్సిడెంట్ చేసినట్టేసి, మళ్లీ ఊరేగింపులో పూలదండలు వేసి గంతులు వేస్తుంటారు. విగ్రహాన్ని గుడ్డిగా పెంచే ఈ హడావుడిలో దాని పవిత్రత ఎక్కడో మూలన పడుతోంది. ఇక ఈ పెద్ద విగ్రహాల పుణ్యమా అని చందాల వసూళ్లు తారస్థాయికి చేరుతున్నాయి. జేబులో చిల్లర లేకపోయినా పర్వాలేదు, వినాయకుడి చందా ఇవ్వకపోతే సమాజంలో పరువు పోయినట్టే. రంగురంగుల లైట్లు, మైక్ సెట్ల మోతలతో చెవులు బద్దలవుతుంటే, పక్కనే చదువుకునే పిల్లలు, అనారోగ్యంతో ఉన్న వృద్ధులు పడే నరకం ఎవరికీ పట్టదు. దేవుడికి పూజ చేస్తుందా లేక పక్కవాడిని ఓడించడానికి ఈ ఈవెంట్ మేనేజ్‌మెంట్ నడుపుతుందా అర్థం కాని పరిస్థితి.

సింగరేణిలో బూట్లు, బిట్లు, కీలల సమస్యలు పరిష్కరించలేని గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు

కార్మిక సమస్యలపై సీఐటీయూ నేతల ధ్వజం

మందమర్రి,సెప్టెంబర్ 13: సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు విఫలమవుతున్నాయని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నేతలు విమర్శించారు. ఆదివారం మందమర్రి యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్. వెంకటస్వామి మాట్లాడారు.ఇటీవల కుదిరిన ఒప్పందాలను ప్రచారం చేయడమే కాకుండా, వాటిని ఎప్పటి నుంచి అమలు చేస్తారో స్పష్టంగా వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. క్వార్టర్స్ కేకే ఓసీపీ పరిధిలో క్వార్టర్లు లేని కార్మికులకు ఇంటి అద్దె ఒప్పందం జరిగినప్పటికీ, ఇప్పటివరకు చెల్లింపులు జరగకపోవడంపై యాజమాన్యం, సంబంధిత కార్మిక సంఘాలు సమాధానం చెప్పాలని కోరారు.కార్మికులకు అందాల్సిన సేఫ్టీ ల్యాంప్ అలవెన్స్‌ను వెంటనే చెల్లించాలని, రక్షణ పరికరాల విషయంలో జాప్యం లేకుండా బూట్లు, సాక్సులు, యూనిఫాం క్లాత్, బిట్లు, కీలు తదితర సామగ్రిని సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన రక్షణ పరికరాల హామీల అమలు కూడా కార్మికులకు సమాధానం చెప్పాలని పేర్కొన్నారు.సింగరేణికి రావాల్సిన బకాయిల విడుదలలో జాప్యానికి కారణాలను ప్రభుత్వం వెల్లడించాలని వెంకటస్వామి కోరారు. గత రెండేళ్లుగా పక్కన పెట్టేసిన రూ.6 వేల కోట్ల నిధులతో సంస్థలో జరిగిన అభివృద్ధిపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని, సంస్థ ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేబర్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గుర్తింపు సంఘం ఎన్నికల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో అన్ని కార్మిక సంఘాలను సమానంగా ఆహ్వానించాలని, సభ్యత్వ రుసుముల నిలుపుదలను నిలిపివేయాలని కోరారు.సమావేశంలో యూనియన్ ఉపాధ్యక్షుడు జడల ప్రవీణ్, అసిస్టెంట్ సెక్రెటరీ ధనిశెట్టి సురేష్, పిట్ సెక్రెటరీలు బద్రి ఆదర్శ్, నాగపల్లి శ్రీధర్, రేగుల శ్రీనివాస్, డి. హరీష్, జట్టు అజయ్, కోమిజల్ల శ్రీనివాస్, ప్రశాంత్, యశ్వంత్, మైనింగ్ స్టాఫ్ నాయకుడు కుక్కల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుడిని పూజిద్దాం వాతావరణం సమతుల్యతను కాపాడుదాం.

టిఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి

మంచిర్యాల : వినాయక చవితి పర్వదినమును పురస్కరించుకొని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజించి వాతావరణ సమతుల్యత కాపాడాలని కావున మంచిర్యాల జిల్లాలోని ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను రేపు ఇండ్లలో ప్రతిష్టించుకొని భావితరాలకు ఆదర్శంగా ఉండాలని భవిష్యత్తులో ఎటువంటి క్యాన్సర్ బారిన పడకుండా మరియు ఇతర వ్యాధుల బారిన పడకుండా మన వంతు గా మట్టి వినాయకులను పూజించాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకుల వల్ల వాతావరణ సమతుల్యత దెబ్బతిని క్యాన్సర్ బారిన పడుతున్నామని మరియు అదేవిధంగా చెరువులు, నదులలో నిమజ్జనం చేయడం వలన చెరువులు,నదులు కలుషితం అవుతున్నాయని కావున మట్టి వినాయకులం పూజించాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా టీఎన్జీవో కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్ కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు కోశాధికారి సతీష్ కుమార్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సత్యనారాయణ,తిరుపతి, రామ్ కుమార్, నరేందర్ సంయుక్త కార్యదర్శి సునీత, ప్రభు సభ్యులు పాల్గొన్నారు..

అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ మంచిర్యాల జిల్లా కమిటీ లో భీమారం మండల విశ్వబ్రాహ్మనులకు చోటు.

భీమారం సెప్టెంబర్ 13. : మంచిర్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా పూసల రుద్ర శర్మ ,మంచిర్యాల జిల్లా జాయింట్ సెక్రటరీ గా నూతి రాంచందర్ చారి, మంచిర్యాల జిల్లా ఈ సి మెంబెర్ గా నూతి మధుశర్మ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ నౌండ్ల సంతోష్ చారి నాయకత్వంలో, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కోటోజు రమేష్ చారీ, ప్రధాన కార్యదర్శి గుండోజు రమేష్ చారీ,కోశాధికారి పందూరి రమణ చారీ సమక్షంలో లో మంచిర్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా పూసాల రుద్రశర్మ ,మంచిర్యాల జిల్లా జాయింట్ సెక్రటరీ గా నూతి రాంచందర్ చారి, మంచిర్యాల జిల్లా ఈ సి మెంబెర్ గా నూతి మధుశర్మ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ నౌండ్ల సంతోష్ చారి మాట్లాడుతూ, నూతన కమిటీ సభ్యులు విశ్వబ్రాహ్మణ కుల సంఘం అభివృద్ధి, కులవృత్తుల పరిరక్షణ, సంఘం ఐక్యత కోసం సమష్టిగా కృషి చేయాలని సూచించారు. విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

నూతన కమిటీ తన పనితీరుతో సంఘానికి మరింత బలోపేతం చేకూర్చేలా పనిచేయాలని ఆకాంక్షించారు.

ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి భూమి పూజ.

మంచిర్యాల జిల్లా, సెప్టెంబర్ 13, : తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్యుల చిరకాల వాంఛ, ఎన్నో ఏళ్ల నిరీక్షణ నెరవేరబోతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ ఉప్పల్ భగాయత్ లో కేటాయించిన 5 ఎకరాలు విలువైన స్థలంలో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన, సముదాయ నిర్మాణానికి అంగరంగ వైభవంగా భూమి పూజ మహోత్సవం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం ఈ చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది, వేద మంత్రోచ్ఛారణల నడుమ భూమి పూజ ఘనంగా జరిగిన అనంతరం కనుల పండుగగా శ్రీనివాస కళ్యాణ మహోత్సవం, ఉదయం 10.30 గంటలకు రాష్ట్రస్థాయి ఆత్మీయ సమ్మేళనం ఉప్పల్ భగాయత్ వేదికగా అత్యంత ఘనంగా నిర్వహించారు, ఈ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు, ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ సభాధ్యక్షులుగా వ్యవహరించగా, తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి విశిష్ట అతిథిగా, మాజీ మంత్రివర్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి. వెంకటేష్ జ్యోతి ప్రజ్వలన చేయగా,గౌరవ అతిథులుగా గడ్డం వివేక్ వెంకటస్వామి - తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ & కర్మాగారాలు, గనులు & భూగర్భ శాస్త్ర శాఖామాత్యులు మరియు వివిధ శాఖల నాయకులు, మంత్రులు పాల్గొన్నారు, ఈ ఆత్మగౌరవ వేడుకకు రాష్ట్ర నలుమూలల నుండి ఆర్యవైశ్య



ప్రముఖులు, మహాసభ ప్రధాన కార్యదర్శి కొండ్ల మల్లికార్జున్, కోశాధికారి రేణుకుంట్ల గణేష్ గుప్త, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇరుకుల్ల రామకృష్ణ, అదనపు ప్రధాన కార్యదర్శి ముక్త శ్రీనివాస్, అసోసియేట్ ఉపాధ్యక్షులు వంగేటి అశోక్ కుమార్, చీఫ్ కో-ఆర్డినేటర్ చింతల రవి కుమార్ గుప్త, రాజకీయ కమిటీ చైర్మన్ ఆగీర్ వెంకటేష్, ఉప్పల్ భగాయత్ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ వలబట్ల ఆనంద్ బాబు మరియు మహాసభ కార్యవర్గం, వైశ్య బంధువులంతా భారీగా తరలివచ్చారు. ఆర్యవైశ్యుల ఐక్యతకు, ఆత్మగౌరవానికి ప్రతీకగా ఐదు ఎకరాలలో నిలవబోతున్న ఈ భవన నిర్మాణం రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘట్టం కానుంది.ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం లోని వివిధ గ్రామాలనుండి వైశ్యప్రముఖులు, వ్యాపార వేత్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

'అమీర్ లోగ్' మూవీ రివ్యూ

'అమీర్ లోగ్' మూవీ రివ్యూ

నటీనటులు: ఎంసీ హరి - మనోజ్ - శశిధర్ - వేద జలంధర్ - రావణ్ నిట్టూరు - విశ్వేందర్ రెడ్డి - సాయియోగి తదితరులు

సంగీతం: స్మరణ్ సాయి

ఛాయాగ్రహణం: ఎస్వీకే

నిర్మాణం: అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్ ఎల్ఎల్పి రచన - దర్శకత్వం: రమణా రెడ్డి సోమ హైదరాబాద్ బ్యాక్ డ్రాప్, ఓల్డ్ సిటీ కథ అంటూ టీం గట్టిగానే ప్రమోట్ చేయడం.. రానా సంస్థ స్పిరిట్ మీడియా రిలీజ్ చేస్తుండటంతో 'అమీర్ లోగ్' అనే చిన్న సినిమాపై బాగానే బజ్ ఏర్పడింది. ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అంచనాలను అందుకుందా? తెలుసుకుందాం పదండి. కథ: హైదరాబాద్ లోని ఓ బస్తీలో ఖాళీగా తిరిగే ముగ్గురు కుర్రాళ్ళు శ్రీను (హరి).. ఫరూక్ (మనోజ్).. మల్లేష్ (శశిధర్).. ఇంట్లో వాళ్ళ మాట వినకుండా ఆవారాగా తిరుగుతుంటారు. ఓ రోజు బస్తీలోనే నజీర్ (సాయి యోగి)తో క్రికెట్ విషయంలో వీరికి గొడవ జరుగుతుంది. అది పెద్ద వివాదంగా మారడంతో ఈ ముగ్గురూ అక్కలా భావించే గీత (వేద జలంధర్) వాళ్లకు ఇంట్లో వాళ్ళ కష్టాలు చెప్పి జ్ఞానోదయం చేస్తుంది. దీంతో ఆ ముగ్గురు పని మీద దృష్టిపెడతారు. ఇంతలో శ్రీను ఆఫీసు వాళ్లతో చిన్న ఘర్షణ జరిగి వారితో క్రికెట్ ఆడి గెలుస్తామని బెట్ కడతాడు. దీంతో సాఫ్ట్ వేర్ జట్టుకి.. బస్తీ టీంకి మధ్య క్రికెట్ మ్యాచ్ జరగ్నుతుంది. మరి ఈ మ్యాచ్ లో బస్తీ జట్టు గెలిచిందా లేదా? తర్వాత ఎలాంటి పరిణామాలు జరిగాయి. మధ్యలో ఈ ముగ్గురు మిత్రుల జీవితాలను ప్రభావితం చేసిన బిర్యానీ కథేంటి అన్నది తెర మీద చూసి తెలుసుకోవాలి.

కథనం - విశ్లేషణ:

ఖాళీగా ఉండే మిత్రుల అల్లరిని చూపించి.. ఏదో ఒక పాయింట్లో వారిలో రియలైజేషన్ వచ్చి జీవితంలో బాగుపడే ప్రయత్నం చేసే కథలు తెలుగు తెరపై చాలానే చూశాం. పెళ్లి చూపులు.. హుషారు.. మేమ్ ఫేమస్.. జాతిరత్నాలు.. ఇలా చ్లలా సినిమాలు ఇదే లైన్లోనే నడుస్తాయి. వీటిలో ఒక్కో సినిమా బ్యాక్ డ్రాప్.. ట్రీట్మెంట్ ఒక్కోలా ఉంటాయి. 'అమీర్ లోగ్' ఇదే లైన్లో సాగుతూ.. పాత బస్తీ నేపథ్యంలో నడిచే కథ. పక్కా హైదరాబాదీ భాష-యాసతో పాటు ఇక్కడ బాగా ఫేమస్ అయిన బిర్యానీ ఫ్లేవర్ ను కూడా ఈ కథకు గట్టిగా దట్టించారు. ఈ బ్యాక్ డ్రాప్ వల్ల ఈ కథకు కొంత ప్రత్యేకత చేకూరిన మాట వాస్తవం. అదే సమయంలో బిర్యానీలో ఫ్లేవర్ ఉంటే బాగుంటుంది కానీ.. మోతాదు ఎక్కువైతే ఇబ్బంది అన్నట్లు 'అమీర్ లోగ్'కు కూడా బ్యాక్ డ్రాప్ తాలూకు ఫ్లేవర్ ఎక్కువైంది. అథెంటిక్ పాతబస్తీ సినిమా చూపించాలనే ప్రయత్నంలో మోతాదుకు మించిన ఉర్దూ డైలాగులు.. లోకల్ ఫ్లేవర్ తో సినిమా పరిధిని కొంచెం తగ్గించేశారనిపిస్తుంది. ఐతే డిఫరెంట్ మూవీస్ చూడాలనుకునేవారు 'అమీర్ లోగ్'పై ఒక లుక్కేయొచ్చు. 'అమీర్ లోగ్' ఫస్ట్ హాఫ్ అంతా నిదానంగా సాగుతుంది. మొదటి అరగంట అయితే ఆ ముగ్గురు ఫ్రెండ్స్ ఖాళీగా తిరగడం మీద రొటీన్ సీన్లతో నడిపించేశారు. ఆ తర్వాత ముగ్గురు హీరోలు జీవితంలో స్థిరపడే ప్రయత్నం చేశాక వారి జీవితాలు ఎలా నడిచాయన్నది కూడా కొంచెం రొటీన్ ఎమోషన్ తోనే నడుస్తుంది. సినిమాలోకి క్రికెట్ ప్రవేశించాకే ఊపు వస్తుంది. ఈ సన్నివేశాలతో యూత్ బాగా కనెక్ట్ అవుతారు. హీరోలు ఆ క్రికెట్ మ్యాచ్ లోనే గెలుస్తారా? ఓడిపోతారా అనే బ్యాంగ్ ఇవ్వడంతో ఇంటర్వెల్ ఆకట్టుకుంటుంది. తర్వాత ఏం జరుగుతుందనే ఆసక్తి నెలకొంటుంది. క్రికెట్ మ్యాచ్ అయ్యాక కథ బిర్యానీ మీదికి మళ్లుతుంది. ఆ సన్నివేశాలు ఓకే అనిపిస్తాయి. దీంతో పాటుగా మనసుకు నచ్చింది చెయ్యాలని చెప్పే సీన్లు.. ఒక లవ్ ట్రాక్ తో 'అమీర్ లోగ్' సెకండాఫ్ బాగానే నడుస్తుంది. ద్వితీయార్ధంలో ఎమోషనల్ సీన్లు కూడా బాగానే పండాయి. కామెడీ పర్వాలేదనిపిస్తుంది. ఈ సినిమాకు ఓపెన్ ఎండింగ్ ఇచ్చారు. ఈ సినిమా 'అంగ్రేజ్' తరహాలో లోకల్ హైదరాబాదీలకు బాగా కనెక్ట్ అవుతుంది. కానీ మిగతా ప్రేక్షకులకు కూడా కనెక్టయ్యేలా యూనివర్సల్ అప్పీల్ ఉంటే మరింతగా ప్రేక్షకులకు రీచ్ అయ్యేది.

నటీనటులు:

మూడు ప్రధాన పాత్రల్లో నటించిన హరి, మనోజ్, శశిధర్ బాగానే నటించారు. కొత్తవాళ్ళైనా లోకల్ హైదరాబాద్ కుర్రాళ్ళుగా బాగానే సెట్ అయ్యారు. తిమ్మరాజు పల్లి టీవీ సినిమాలో కథానాయికగా బాగా మెప్పించిన వేద జలంధర్ ఇందులో చేసిన పాత్రకు అంతగా సెట్ అవలేదు. అంత క్యూట్ హీరోయిన్ కి ఇలాంటి పాత్ర ఇచ్చారేంటి అనిపిస్తుంది. చాచా పాత్రలో విశ్వేందర్ చాలా బాగా నటించాడు. రావణ్ నిట్టూరు.. సాయియోగి.. మిగిలిన కొత్త నటీనటులు వారి వారి పాత్రల్లో పర్వాలేదనిపించారు.

సాంకేతిక వర్గం:

'అమీర్ లోగ్'కు నిర్మాణ విలువలు ఒకే అనిపిస్తాయి. సాంకేతికంగా సినిమా ఇంకాస్త మెరుగ్గా ఉండాల్సిందనిపిస్తుంది. కెమెరామన్ ఎస్వీకే విజువల్స్ పర్వాలేదనిపించినా ఈ సినిమాలో చాలా సీన్లకు కలర్ గ్రేడింగ్.. డిఐ సరిగా చేయలేదు. స్మరణ్ సాయి బ్యాగ్రౌండ్ మ్యూజిక్ యావరేజ్. పాటలు మాత్రం బాగున్నాయి. దర్శకుడు పాత కథే తీసుకున్నా హైదరాబాద్ బ్యాక్ డ్రాప్ లో కొత్తగా చెప్పాలనుకున్నాడు కానీ కాస్త రొటీన్ గానే తెరకెక్కించాడు. తన రైటింగ్.. టేకింగ్ ఓకే అనిపిస్తాయి. డైలాగులు కొన్ని చోట్ల బాగున్నా.. ఉర్దూ మోతాదు ఎక్కువైపోయింది.

చివరగా:

అమీర్ లోగ్.. పర్వాలేదనిపించే హైదరాబాదీ ఫ్లేవర్ రేటింగ్ - 2.5/5

అంటే ఫ్యాన్స్ ఇప్పుడు కస్టమర్లా..

సినిమా హీరోయిన్లకు ఫాలోయింగ్ కొత్త విషయం కాదు. ఒకప్పుడు సినిమా రిలీజ్ సమయంలోనే ఫ్యాన్స్‌తో ఆ బాండింగ్ ఎక్కువగా ఉండేది. ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్ వల్ల రోజూ టచ్‌లో ఉండే పరిస్థితి వచ్చింది. అదే సోషల్ మీడియా ఇప్పుడు ఇంకో దశకు వెళ్లింది. ఫాలో అవ్వడం ఒకటి.. ప్రత్యేక కంటెంట్ కోసం నెలకు డబ్బులు కట్టడం మరోటి. కొందరు నటీమణులు పెయిడ్ సబ్‌స్క్రిప్షన్స్ పెట్టడంతో ఫ్యాన్, సెలబ్రిటీ మధ్య లెక్క కూడా కాస్త మారుతోందనే మాట వినిపిస్తోంది. ఇక ఈ టాపిక్ మీద చాలామంది హీరోయిన్లు పెద్దగా మాట్లాడలేదు. కానీ రాశి సింగ్ మాత్రం తన అభిప్రాయం చెప్పింది. ఇన్‌స్టాగ్రామ్ సబ్‌స్క్రిప్షన్స్‌లో తనకు తప్పేమీ కనిపించడం లేదని తెలిపింది. ఎవరి అకౌంట్ వాళ్లది, ఏం పెట్టాలనేది వాళ్ల ఇష్టమని చెప్పింది. నచ్చకపోతే సబ్‌స్క్రైబ్ అవ్వకుండా ఉండొచ్చని కూడా సింపుల్‌గా సమాధానం ఇచ్చింది. ఆమె మాటలు వైరల్ కావడంతో ఈ టాక్ మళ్లీ మొదలైంది. అయితే సోషల్ మీడియాలో మరో వాదన కూడా ఉంది. ఇంతకాలం ఫ్యాన్స్ ఉచితంగా చూసిన ఫొటోలు, వీడియోల మధ్య ఇప్పుడు ప్రత్యేకంగా డబ్బులు కట్టే కంటెంట్ రావడం వల్ల ఫాలోవర్ కంటే కస్టమర్ అనే భావన ఎక్కువవుతోందని కొందరు అంటున్నారు. నెలకు ఒకసారి డబ్బులు చెల్లిస్తే ఏం కొత్తగా వస్తుంది, అది నిజంగా ఆ ధరకు సరిపోతుందా అన్న ప్రశ్నలు కూడా అక్కడే మొదలవుతున్నాయి. షావుకారు జానకి ౣాౠజవతీఅంవఎవత్ మరోవైపు సెలబ్రిటీలకు ఇది తప్పు కాదనే వాళ్లు కూడా ఉన్నారు. ఫొటోషూట్స్, వెనుక జరిగే విషయాలు, ప్రత్యేక వీడియోలు లేదా అభిమానులతో నేరుగా మాట్లాడే అవకాశం కోసం డబ్బులు కట్టేవాళ్లు ఉంటే అందులో సమస్య ఏంటని వాళ్లు ప్రశ్నిస్తున్నారు. యూట్యూబ్, ఓటీటీ, మెంబర్‌షిప్స్ అన్నీ సబ్‌స్క్రిప్షన్ మీదే నడుస్తున్నప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో మాత్రమే దీనిని వేరుగా చూడాల్సిన అవసరం లేదనే మాట కూడా వినిపిస్తోంది. ఇక్కడ ఇంకో విషయం కూడా ఉంది. ఫాలోవర్లు లక్షల్లో ఉన్నారని పెయిడ్ సబ్‌స్క్రైబర్స్ కూడా అదే రేంజ్‌లో వస్తారని చెప్పలేం. ఒక హీరోయిన్‌కు సోషల్ మీడియాలో మంచి క్రేజ్ ఉండొచ్చు. కానీ నెలనెలా డబ్బులు కట్టేంత ఆసక్తి ఎంతమందిలో ఉందన్నది వేరే లెక్క. అందుకే ఈ ఫీచర్ సెలబ్రిటీలకు ఫాలోయింగ్ ఎంత బలంగా ఉందో మరో విధంగా చూపించే అవకాశం ఉందని కొందరు చెబుతున్నారు. రాశి మాత్రం ఈ మొత్తం చర్చను ఒక చిన్న లైన్ దగ్గరే ఆపేసింది. నచ్చితే తీసుకోండి.. లేదంటే వదిలేయండి అన్నది ఆమె మాట. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఫ్యాన్ ఇప్పుడు కేవలం ఫాలోవరేనా, లేక డబ్బులు కట్టే కస్టమర్‌గా కూడా మారుతున్నాడా అనే టాక్ మాత్రం కొనసాగుతోంది. ఎవరి లెక్క వాళ్లది.. చివరకు సబ్‌స్క్రైబ్ చేయాలా వద్దా అన్న నిర్ణయం మాత్రం అభిమానిదే.

'ఇరుముడి'లో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్.. కెరీర్ జర్నీ ఆసక్తికరం!

మాస్ మహారాజా రవితేజ హీరోగా, శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా 'ఇరుముడి' ఈరోజే థియేటర్లలోకి వచ్చి మంచి విజయాన్ని అందుకంటోంది. ఈ సినిమాలో రవితేజ సరసన హీరోయిన్‌గా నటించి అందరి దృష్టిని ఆకట్టుకుంటోంది కోలీవుడ్ బ్యూటీ ప్రియా భవానీ శంకర్. న్యూస్ రీడర్‌గా ప్రయాణం మొదలుపెట్టి, టీవీ సీరియల్స్ ద్వారా గుర్తింపు తెచ్చుకుని, ఇప్పుడు స్టార్ హీరోల పక్కన నటిస్తున్న ఈ చిన్నదాని సినీ జర్నీ విశేషాలు చూద్దాం.. ఇక న్యూస్ రీడర్ నుంచి సీరియల్ నటిగా..: తమిళనాడుకు చెందిన ప్రియా భవానీ శంకర్ చదువు పూర్తయిన తర్వాత మొదట టీవీ ఛానెల్‌లో న్యూస్ రీడర్‌గా తన కెరీర్ ప్రారంభించారు. వార్తలు చదువుతూనే తన అందం, స్పష్టమైన మాటలతో తమిళ ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ఆ తర్వాత 2014లో బుల్లితెరపైకి అడుగుపెట్టి ఓ పాపులర్ సీరియల్ ద్వారా ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యురాలిగా మారిపోయారు. ఇక అలా చిన్న తెరపై సాధించిన క్రేజ్ ఆమెకు వెండితెర అవకాశాలను తెచ్చిపెట్టింది. సినిమా ఎంట్రీ.. కోలీవుడ్‌లో బిజీ బిజీ: 2017లో వైభవ్ సరసన 'మేయాద మాన్' అనే తమిళ సినిమాతో కథానాయికగా ప్రియా శంకర్ సినీ రంగుల ప్రపంచంలోకి ఎంట్రీ ఇచ్చారు. ఇక తొలి చిత్రంతోనే మంచి మార్కులు కొట్టేసిన ఈ భామ.. 'కడైకుట్టి సింగం', 'తిరుచిత్రంబలం' వంటి హిట్ చిత్రాల్లో నటించారు. ఆ తర్వాత తమిళంలో విశాల్, శింబు, కమల్ హాసన్ వంటి దిగ్గజ నటుల సరసన అవకాశాలు దక్కించుకుని స్టార్ హీరోయిన్‌గా తన స్థానాన్ని బలపరుచుకున్నారు. 'ఇరుముడి'లో కావేరిగా: తెలుగులో గతంలో 'కళ్యాణం కమనీయం', 'భీమా' చిత్రాల్లో నటించిన ప్రియా, అక్కినేని నాగచైతన్య హిట్ వెబ్ సిరీస్ 'దూత'లోనూ కనిపించారు. ఇక ఈరోజే విడుదలైన 'ఇరుముడి'లో ఆమె 'కావేరి' అనే ఎమోషనల్ రోల్‌లో మెప్పించారు. రవితేజతో కలిసి నటించడం చాలా మంచి అనుభవమని, సెట్‌లో ఆయన ఎంతో సహజంగా, ప్రేమగా ఉంటారని ఆమె మురిసి పోయారు. ఈ సినిమా హిట్‌తో తెలుగులో మంచి బ్రేక్ సాధించారు. ఎలాంటి సినీ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా స్వశక్తితో న్యూస్ యాంకరింగ్ నుంచి వెండితెర వరకు ఎదిగిన ప్రియా భవానీ శంకర్ ప్రయాణం ఎందరికో స్ఫూర్తిదాయకం. ప్రస్తుతం నాగచైతన్య సరసన 'ధూత 2' వెబ్ సిరీస్‌తో పాటు తమిళంలో 'డిమోంటి కాలనీ 3' చిత్రాలతో ఎంతో బిజీగా ఉంది. ఈ'ఇరుముడి' సక్సెస్‌తో తెలుగులో కూడా ప్రియా భవానీ శంకర్ వరుస ఆఫర్లు అందుకుంటూ మరింత ముందుకు దూసుకుపోవాలని ఆశిద్దాం..

వైట్ ఫ్రాక్ లో గ్లామర్ టచ్.. నుస్రత్ అందానికి ఫ్యాన్స్ ఫిదా!

తెలుగు, తమిళ్ అంటూ భాషతో సంబంధం లేకుండా ఎప్పటికప్పుడు తన అందచందాలతో.. అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంటున్న నుస్రత్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. 2006లో జై సంతోషీ మా అనే చిత్రం ద్వారా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ 2010లో తెలుగులో తాజ్ మహల్ సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. 2016లో తమిళంలో వాలిబా రాజు వంటి చిత్రాలలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్న నుస్రత్ ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ రోజుకొక ట్రెండీ ఫోటోతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇక ట్రెండీ అవుట్ ఫిట్ లో నుస్రత్ గ్లామర్ టచ్.. ఈ మేరకు తాజాగా మరో లేటెస్ట్ అవుట్ ఫిట్ తో ఆడియన్స్ ముందుకు వచ్చింది. ఎఫీ కాట్స్ అనే డిజైనర్ లేబుల్ కి చెందిన ఐవరీ కలర్ కీరా డ్రెస్ ధరించి తన గ్లామర్ తో కుర్ర కారుకు చెమటలు పట్టించింది. షోల్డర్ లెస్ మ్యాక్సీ కాలం గౌన్ ధరించిన ఈమె.. ఇందులో చాలా స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిచ్చింది. వైట్ కలర్ జాక్వర్డ్ మెటీరియల్ తో హెవీ పువ్వులను డిజైన్ చేశారు. డీప్ వీ నెక్ దీనికి బ్లాక్ కలర్ వెల్వెట్ స్టేట్మెంట్ బోలు తో కలిపి జత చేశారు. దీనికి సరళమైన జువెలరీ తో తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసింది నుస్రత్. మొత్తానికి అయితే షోల్డర్ లెస్ మ్యాక్సీ కాలమ్ గౌన్ ధరించి తన అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. తెలుగులో నుస్రత్ నటించిన చిత్రం.. తన్వీర్ భరూచా, తస్నీమ్ భరూచా దంపతులకు 1985 మే 17వ తేదీన బొంబాయి మహారాష్ట్రలో జన్మించింది . కిట్టి పార్టీ అనే టీవీ సీరియల్ ద్వారా నుస్రత్ నటన రంగంలోకి అడుగుపెట్టి, 2006లో వచ్చిన జై సంతోషీ మా అనే చిత్రం ద్వారా సినీ ప్రేక్షకులను పలకరించింది. తెలుగులో తాజ్ మహల్ సినిమాలో శృతి పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. మళ్లీ మరో తెలుగు చిత్రంలో నటించలేదు. అప్పటినుంచి ఇప్పటివరకు హిందీలోనే సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది నుస్రత్. నుస్రత్ ప్రస్తుత సినిమాలు.. లవ్ రంజన్ తదుపరి చిత్రంలో కూడా ఈమె అవకాశం దక్కించుకుంది. ఇందులో అజయ్ దేవగన్ , రణబీర్ కపూర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మరొకవైపు బన్ టిక్కీ అనే ఒక నాటకీయ చలన చిత్రంలో నటిస్తోంది. అలాగే ఘూస్టోర్ పండత్ అనే మరో హిందీ చిత్రంలో కూడా ఈమె భాగమైంది. ఒకవైపు వరుస సినిమా షూటింగ్ లతో బిజీగా ఉన్న ఈమె మరొకవైపు సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ గ్లామర్ ఫోటోలతో ట్రెండీ అవుట్ ఫిట్ తో అభిమానులకు దగ్గర అవుతుంది నుస్రత్. తెలుగులో కూడా మరిన్ని అవకాశాలు అందుకోవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

చరణ్, ఎన్టీఆర్, ప్రభాస్.. ప్రేమలు భామ దారెటు?

మమిత బైజు పేరు ఈమధ్య సోషల్ మీడియాలో ఏ రేంజ్‌లో తిరుగుతుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 'ప్రేమలు'తో ఒక్కసారిగా తెలుగు, తమిళ ప్రేక్షకులకు దగ్గరైన ఈ అమ్మాయి.. ఆ తర్వాత వరుసగా మంచి సినిమాలు పట్టేస్తోంది. ఇప్పుడు 'విశ్వనాథ్ అండ్ సన్స్' తర్వాత వచ్చిన రెస్పాన్స్ చూస్తుంటే మమిత నెక్స్ట్ ఎవరితో చేస్తుందన్నదే ఎక్కువ ఇంట్రెస్ట్‌గా మారింది. 'ప్రేమలు'లో రీను పాత్ర మమితకు బాగా కలిసి వచ్చింది. నేచురల్ లుక్, సింపుల్ క్యారెక్టర్ కావడంతో ఆ సినిమా తర్వాత ఆమెకు మంచి ఫాలోయింగ్ వచ్చింది. తర్వాత ప్రదీప్ రంగనాథన్‌తో 'డ్యూడ్', విజయ్ 'జన నాయకన్', ధనుష్ 'కారా' లాంటి సినిమాలతో తమిళంలో కూడా వరుసగా పెద్ద ప్రాజెక్టుల్లో కనిపించింది. ఇప్పుడు సూర్యతో 'విశ్వనాథ్ అండ్ సన్స్' చేయడం వల్ల స్టార్ హీరో పక్కన కూడా మమిత ఎలా కనిపిస్తుందో ఒక క్లారిటీ వచ్చేసింది. ఇక్కడే ఆమె కెరీర్‌కు నెక్స్ట్ స్టెప్ కనిపిస్తోంది. ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాలు చేస్తున్న ప్రభాస్, అల్లు అర్జున్, ఎన్టీఆర్, రామ్ చరణ్ లాంటి హీరోల దగ్గర హీరోయిన్ కాంబి నేషన్స్ కూడా పెద్ద చర్చే అవుతున్నాయి. రష్మిక, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, త్రిప్తి డిమ్రి లాంటి పేర్లు వరుసగా పెద్ద సినిమాల్లో కనిపిస్తున్నాయి. అదే లిస్టులో మమిత పేరు కూడా చేరే టైమ్ వచ్చిందా అనిపిస్తోంది. కాకపోతే మమిత ఇప్పటివరకు చేసిన పాత్రలు ఎక్కువగా నేచురల్, యూత్‌ఫుల్‌గా ఉండేవే. పెద్ద యాక్షన్ సినిమా, భారీ సెటప్, స్టార్ హీరోతో గ్లామర్ ఎక్కువగా ఉండే పాత్రలో మాత్రం ఇంకా పరీక్ష కాలేదు. అందుకే ఒక్కసారిగా అలాంటి సినిమా వస్తే ప్రేక్షకులు ఎలా తీసు కుంటారన్నది కూడా చూడాలి. అదే సమయంలో ఇప్పుడున్న ఫ్రెష్ ఫేస్ ఇమేజ్ ఆమెకు పెద్ద ప్లస్ కావచ్చు. మరో విషయం ఏంటంటే మమితను ఇప్పుడు ఒక్క మలయాళ హీరోయిన్‌గా చూడడం కూడా కష్టం. 'ప్రేమలు'తో తెలుగులో పరిచయం ఉంది. తమిళంలో ఇప్పటికే విజయ్, ధనుష్, సూర్య లాంటి హీరోల సినిమాలు చేసింది. అంటే కొత్త పాన్ ఇండియా సినిమాలో తీసుకున్నా ఆమెను మొదటి నుంచి పరిచయం చేయాల్సిన అవసరం ఉండదు. మూడు ఇండస్ట్రీల్లో తెలిసిన ముఖం కావడం ఇప్పుడు మేకర్స్‌కు ఉపయోగపడే విషయం. అసలు లెక్క మాత్రం ఇప్పుడు ఆమె ఎలాంటి సినిమా ఎంచుకుంటుందన్నదే. మరో చిన్న లవ్ స్టోరీ చేస్తుందా.. లేక నేరుగా పెద్ద స్టార్ పక్కన కనిపిస్తుందా చూడాలి. ప్రస్తుతం ఉన్న క్రేజ్ చూస్తే మాత్రం మమితకు నెక్స్ట్ ఒక పెద్ద హీరో సినిమా పడితే కెరీర్ మరో లెవెల్‌కు వెళ్లే ఛాన్స్ ఉంది.

Printed , Published and Owned by POLAGONI ALIVELU, and Printed at Smilys Online, 6-7-48, Vanasthalipuram, Shopping Complex, Rangareddy-500070. Telangana State and Published from 17-10-25, Plot No.H.No. 4-136/12, Turkayamjal Journalist Colony, Rangareddy501510, Telangana State. Editor: POLAGONI ALIVELU. PRGI No. TGTEL/25/A3190. Phone No: +91 7989151815